**కుడిచేత్తో నుదుట పట్టిన చెమట తుడుచుకుంటూ, బెంచీ చివర ఎలాగో కాస్త జాగా సంపాదించుకుని, ఉస్సురంటూ కూలబడ్డాడు వెంకటప్పయ్య.**

**ఎడం చెయ్యి కోటు జేబులోంచి తియ్యటానికి వల్లకాదు మరి. దాని గుప్పెట్లో ఓ పది రూపాయలనోటూ కాస్త చిల్లరా ఉన్నాయి.**

ఈ వయస్సులో అదేవిధమైనా కష్టమే, వచ్చిన ఏమి అవసరం మాట దేవుడెరుగు, తన ఊరికి లెఫ్ట్ రైట్ కొట్టెయ్యాలసిందే! పెద ప్రాణం. దడదడలాడిపోతోంది ఇంతకీ ఈ నీరసం. పేరకి తిండి పడక పోతంతచేత ఏర్పడ్డదినా! జవాబుగా. ఇటు చూస్తూ అటు దగ్గా కానిదేదో అతని నోటి నుంచి బయటకొచ్చింది. ఇంట్లో ఉంటే ఈ పేగస్థుడు ఆ చేసే ఒక్కపూట భోజనం కానిస్తే మాత్రం ఏ పదస్వర్తిలోనో




కాస్సేపు మేను జారేసే సౌకర్యమేది తనకి? ఇది లేదు అది లేదని యింట్లోది గుట చెయ్యనక్కరలేదు. అప్పులాళ్లు ఎవరూ తన వీధి తలుపు తట్టనక్కరలేదు. చిలిం దాకీలే ఉన్నాయి పెయ్యి. పైమాటగా అని జోలిగలా రొదవెయ్యడానికి తన మనసు చాలు. అంతట బరువు నెత్తిమీద తంతూండగా యిక విశ్రాంతి అనగా ఏకాంటిది? అయినా ఎవరు మాత్రం ఎన్నేన్ని ఓపిక పడతారు! ఈ కొట్టిన రిమైండర్లన్నీ ఏ గంగలో కలిశాయో! ఇప్పటికైనా తన పెన్షన్ కాగితాలు కొత్తనై - యింక నెలకైనా తన డబ్బులు తన చేతిలో పడతాయో లేదో! ఆ ట్రెజరీ ఆఫీసరు మహానుభావుడు తనలాంటి సామాన్యులకి ఇవాళైన దర్శనం యిస్తాడో లేదో ... ఈ బంట్రోతు పూజారి తన కాగితం అంది చేరాడో లేదో - శ్రీ ఒపడి స్వయంగా వచ్చినా తన పని అవుతుందో లేదో.. కాఫీ తాగి వదాం ఎదిపుని కడుపు గిగ్గోలు పెడుతునా ఈ లోగా వాడు కబురు తెచ్చి ఎక్కడ పోరాడో అని అలాగే తగ్గబట్టుకుని అక్కడే ఉండి పోయాడు అతను.

తన పేరు ఎవరో పిలిచినట్టై ఉలిక్కిపడి లేచాడు వెంకటప్పయ్య. పిలిచినవాడు. ప్యూను కాని వాడు ట్రెజరీ ఆఫీసులోంచి రాలేదు. ఎదుటి బింగ్లో ఉన్న కలెక్టరాఫీసు నుంచి వాడిరాక. మిమ్మల్ని అయ్యగారు రమ్మంటున్నారు. అంటే ఆశ్చర్యంగా వాణ్ని అనుసరించాడు. వాడు ఆయన్ని అలా తీసుకెళ్ళి తీసుకెళ్ళి, ఓ లోపలి రూమ్‌లో ఓ ఫేన్ కింది ఓ కుర్చీలో కూచో పెట్టి వెళ్ళిపోయాడు. టేబుల్‌కి అవతల కూర్చున్న ఆఫీసరు లాంటి వాడు లేచి

నమస్కారం పెట్టారూ.. నేను కలెక్టరుగారి పియ్యేని .. మీరు లేవకండి ... పెద్దవారు- కూర్చోండి అని కూర్చోబెట్టేశాడు. హఠాత్తుగా వచ్చిన యీ పదవికి మూలమేమిటో వెంకటప్పయ్యకి బోధపడకుండానే పియ్యే కాఫీ టిఫినూ తెప్పించాడు. కడుపు యింకా నిండకుండానే కడుపు నిండి పోయే కబురు చెప్పాడు. కలెక్టరు గారు వెంకటప్పయ్య దగ్గిర చదువు కున్నాడట. అతన్ని ఇందాక కార్లోంచి వెళుతూ తొందరలో చూశారుట. అయినా అవునో కాదో అని ట్రెజరీ ఆఫీసుకి ఫోన్ చేసి కాగితాలు తెప్పించి వెరిఫైచేసి నిజం తెలుసుకున్నారుట. దగ్గిరుండి అప్పటి కప్పుడు శాంక్షన్ చేయించారుట. వెంకటప్పయ్య యింటికి వెళ్ళే ముందుగానే ఆ కాగితాలు అక్కడికి చేరి ఉంటాయిట. ఆయనకి అవాళ చాలా బిజీ డేట అయినా మధ్యాహ్నం భోజనానికి బంగళాకి వెళ్ళే టప్పుడు కార్లో అతన్ని తీసుకువెళతాడనీ అప్పటిదాకా ఆయన ఆతిథ్యపు బాధ్యత పియ్యేకి అప్పచెప్పేరుట.

ఎదురు చూడని అంతటి మధురానుభూతికి ఆ అర్భకప్రాణి తట్టుకోలేక పోయాడు. తింటూ తింటూన్న ప్లేటులోనే చెయ్యి కడిగేసుకున్నాడు. లేచి నిలబడి పోయాడు. "కడుపులో అదోలా ఉంది. ఓ సోడాకాయ తాగివస్తా" అన్నాడు. "అయ్యో ఆ మాత్రం దానికి మీరు లేవాలా, కావాలంటే మాత్రా, కూల్డ్రింకూ నేను తెప్పించనూ, ఇదిగో... ఏవాయ్ రవణా" అని పియ్యే అంటూంటే లేదండీ... పొద్దుటే ఓ సారి అలా తిరిగిరావడం నాకు అలవాటు. ఇవాళ అది కుదరక ఏదోలా ఉంది. అలా నాలు గడుగులు వేసివస్తే సర్దుకుంటుంది. ఓ అరగంటలో వచ్చేస్తాగా!" అని బయలు దేరిపోయాడు. ఫ్యాన్ని పంపిస్తానన్నా వద్దని కొట్టిపారేశాడు.

వెంకటప్పయ్య ఆ పెద్ద ఆవరణలో ఆలోచిస్తూ ముందుకి అడుగులు వేశాడు. పైకి వినయం నటించి ఎంత అణగద్రొక్కుదామని ప్రయత్నించినా అతనిలోని ఉక్కిరి బిక్కిరికి కిక్కురుమనకుండా ఎందుకు పడి ఉందో బోధపడలేదు. ఎందుకూ పనికి రాని బడిపంతులు బతుకు అనుకుంటారు కాని ఈ నాడు ఎంత పెద్ద ఆఫీసరుగా పని చేసినా ఓ నాడు యితని చేత అక్షరాలు దిద్దించిన ప్రత్యేకమైన ఖ్యాతి ఎవరిది? ఇంతకంటె మంచి పెద్ద పదవిలేదు అనిపించుకునే జిల్లా కలెక్టరుకే తను గురువు. పెద్దగాలి వస్తే పాకలూ, పందిళ్ళూ పడి పోతాయి. భూకంపమే వస్తే మేడలూ, మిద్దెలూ నేలమట్టమౌతాయి. ఈ పాడు

## ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

## *1976* సంక్రాంతికి

## కార్టూనిస్టులకు చిత్రకల్పన పోటీ

# రు. 1,000/- బహుమతులు

### ప్రథమ బహుమతి: రు. 500/-

### ద్వితీయ బహుమతి: రు. 300/-

### తృతీయ బహుమతి: రు. 200/-

1. కార్టూనిస్టులకు రు. 1,000/- బహుమతులను సమర్పించే కొత్త పథకాన్ని ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రికతలపెట్టిందనితెలియపర్చడానికి ఆనందిస్తున్నాము
2. ఇలస్ట్రేటెడ్ వీక్లీలో 'డెన్నిస్ ది మినెస్', హ్యాగర్ట్, సండేస్టాండర్డ్‌లో 'బ్రింగింగ్ అప్ ద ఫాదర్', 'అయోడిన్'వలె వారం వారం. ప్రతిరోజూ ప్రకటించడానికి వీలైన కార్టూన్ సీరీస్ తెలుగు కార్టూనిస్టుల నుండి ఆహ్వానిస్తున్నాము.
3. 'మిక్కీ మవుస్' 'డోనాల్డ్‌డక్' వరుసలో తెలుగులో పిల్లలకు కార్టూన్ కథలను మీ వూహాశక్తి మేరకు స్వతంత్రంగా చిత్రించి పంపవచ్చును.
4. ఏదైనా ఒక పాత్రను లేదా కొన్ని పాత్రలను సృష్టించాలని చిత్రకారులు గుర్తుంచుకోవాలి.
5. కార్టూన్ సీరీస్‌లో ముఖ్యమైన విషయం ఏమంటే ఒక్కొక్క వారం ఒక్కొక్క అంశంపై వ్యంగ్యాత్మకంగా కాని వినోదాత్మకంగా కాని విషయం ముగింపుకు వచ్చి స్ఫూర్తిని కలిగించాలి.
6. ఒక్కొక్క కార్టూనిస్టు ఎన్ని స్ట్రిప్పు అయినా ఎన్ని కార్టూన్ కథలయినా ఎంట్రీలుగా పంపవచ్చును. కనీసం మూడు మాసాలకు సరిపోవాలి.
7. లైను బాగుండాలి. అక్షరాలు స్పష్టంగా చక్కగా వుండాలి.
8. కార్టూనిస్టులు తమ పూర్తి చిరునామా ప్రతి కార్టూన్ వెనుకా వ్రాయాలి.
9. కథగా వేసే కార్టూన్ సీరీస్ తప్ప విడి కార్టూను అంగీకరించబడవు.
10. కార్టూన్ సీరీస్ తమ సొంతమని అనుసరణ కాదని హామీ వ్రాసి సంతకంచేసి పంపాలి.
11. చిత్రాలు ఇండియన్ ఇంక్‌తో వేయాలి. వార పత్రికకైతే స్ట్రిప్ డెమీ పూర్తి పేజీకి సరిపోవాలి.
12. దినపత్రికకైతే దినపత్రిక నాలుగు కాలాలకు మించకుండా రెండున్నర అంగుళాల ఎత్తు స్ట్రిప్ వేయాలి. అచ్చులో 7" × 2" రావాలి.
13. కార్టూన్లు తిప్పి పంపగోరువారు తమ చిరునామా వ్రాసి స్టాంపులు అతికించిన కవర్లు జతచేసి పంపాలి.
14. బహుమతుల విషయంలో పూర్తి నిర్ణయం ఆంధ్రజ్యోతి సంపాదక వర్గానిదే. బహుమతుల విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
15. మీ కార్టూను కథలను/స్ట్రిప్సును ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 1976 సంక్రాంతికి కార్టూనిస్టుల చిత్రకల్పన పోటీ పోస్టుబాక్సు నెంబరు 712, విజయవాడ-520010 కు 30-11-1975 లోపున అందేటట్లు పంపాలి.
16 తెలుగు కార్టూనిస్టులు యీ సదవకాశాన్ని వినియోగించుకుని కార్టూన్ సీరీస్ చిత్రించి బహుమతులు గెల్చుకుంటారని ఆశిస్తాము

బహుమతులకు కాకుండా సాధారణ ప్రచురణకు స్వీకరించిన కార్టూన్ సీరీస్‌కు పారితోషికం వుంటుంది,

—ఎడిటర్



దీపం వెలిగిస్తున్నావా పాపా! పాపాలు సోకని పాలవ్రేళ్ళతో— దాసినారె

ఫోటో : ఆర్. ఉదయభాస్కర్, తిరుచునాపల్లి

---

ప్రపంచంలో ఏది శాశ్వతం? ఒక్కటొక్క ఉన్నతోన్నతుణ్ని చేశామనే చిన్న తృప్తి చాలదా!

"మేష్టారూ. మేష్టారోయ్... మిమ్మల్నే.. కాస్త ఆగండీ బాబూ!" ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు.

"చేతులకి పేరారుగాని చేపీలు మూతికి కాదుగా... ఎన్నేళ్ళో అయిపోయింది. మా గురువుగార్ని చూసి, కాస్త మాటాడుకోనివ్వండి మరి..."

అటూ ఇటూ ఇద్దరు పోలీసుల మధ్య ఓ నడివయస్సు రౌడీ అప్రయత్నంగా నిలబడిపోయాడు. వెంకటప్పయ్య వాడికి కాస్సేపు మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చారు పోలీసులు. ఆ కాస్సేపూ ఫుల్‌స్టాప్. కామా లేకుండా అలా వాగుతూనే ఉన్నాడు వాడు. ఎన్ని అడిగేడో ఎన్ని చెప్పేడో యింక అంతూ దరీ అంటూలేదు. ఎన్నాళ్ళనుంచో ఎరుగున్న మనిషి ఎంతో ఆప్యాయంగా పలకరించిన అనుభూతి కలిగి నోట మాట రాలేదు వెంకటప్పయ్యకి.

"పద. పద. ఎంతసేపు వాగుతావు? ఎంతసేపూ నువ్వు అరిచి చావడమేగాని ఆ అయ్యగారి నోట ఒక్క ముక్క ఊడి పడదే? ఇంతకీ ఎవర్నిచూసి ఎవరనుకున్నావో. నీలా అయ్యగారు చదువు చెప్పేరో లేదో!"

"ఊరుకోవయ్యా మా గురుశిష్య సంబంధం అదెంత గొప్పదో నీకేం తెలుసు!"

"తెలుస్తూనే ఉందిగా! నిన్నిలా తయారు చేసినందుకు ఆ అయ్యగార్ని మెచ్చుకోవాలి!"

అందరూ నవ్వేరు. ఒక్క మాట అయినా అంత పెద్ద శబ్దంవల్ల తప్ప వినబడలేదు. ఎంతమంది తనవైపు చూసేరో. అందరూ తన్నే గుచ్చిగుచ్చి చూస్తున్నట్టై ఎంతో సిగ్గనిపించింది వెంకటప్పయ్యకి. వాడికి మాత్రం చీమ కుట్టినట్టులేదు.

ఇంకా నన్ను జైల్లో పెట్టడం లేదు మేష్టారూ, విచారణ పూర్తి కాలేదులెండి. అందాకా లాకప్‌లో ఉంచుతారని మీకు తెలుసుగా! అది ఎక్కడో దూరం కాదులెండి. ఇక్కడికి మహా ఉంటే రెండు ఫర్లాంగులుంటుంది. నిక్షేపంగా మనిషిని చూస్తూ మాటాడుకోవచ్చు... గొప్ప సదుపాయం! మీరు ఒక్క ఛోగట్టా చెప్పలేదు. ఎన్నాళ్ళైతే చూశానో మిమ్మల్ని! తప్పకుండా వస్తారుగా! ఆ కటకటాలు పట్టుకుని అలా మీ కోసం ఎంతసేపైనా చూస్తూ ఉంటాను!'

పోలీసులు లాగేరారు. వాడు వెళ్ళిపోయాడు. కాని వాడి చూపులూ. మాటలూ. వెంకటప్పయ్యని ఎప్పటికీ ఒదిలేలా కనిపించలేదు!

వరండా మీద స్తంభాన్ని ఆనుకుని కూలబడిపోయాడు వెంకటప్పయ్య. కలెక్టరుపేరేగాని. కాదేమే ఖైదీదిగాని పేరేనా తెలుసుకోనందుకు ఆశ్చర్యపోయాడు అతను. కాని తెలుసుకోవలసింది గుర్తు పెట్టుకోవలసింది రూపంగాని, పేరుకాదు. కలెక్టర్ని తను చూడలేదు గాని ఖైదీగాడు అనుమానం లేకుండా తన శిష్యుడే, కారులో కలెక్టరు బంగళాకి వెళ్ళేందుకు తను సిద్ధమైతే అంతకుముందు కాలినడకని కటకటాల కొట్టుకు వెళ్ళి తీరవలసిందే. గుండె దడదడలాడి నిలబడిపోయాడు వెంకటప్పయ్య. గబగబా బస్‌స్టాండు వైపు కదిలిపోయాడు.

ఇల్లు చేరుకున్నాడు గాని అనుకున్న పని అతిసులువుగా పూర్తయిందనేసంతృప్తి మిగులేదు అతనికి. ఏదేనా అనుకున్నారు. నా శిష్యుడే సుమా!' అని సాటి మేష్టర్లవద్దైనా ఏము గర్వప్రజ్ఞలు చెప్పుకోబోతే మాత్రం నీరసంగా నవ్వుతుంటాడు. ★